# Third India-U.S. 2+2 Ministerial Dialogue

October 21, 2020

---

## భారత్-యూ.ఎస్. మూడవ 2+2 మంత్రుల చర్చలు

అక్టోబర్ 21, 2020

భారత్-యూ.ఎస్. మూడవ 2+2 మంత్రుల చర్చలను 27 అక్టోబర్ 2020న న్యూఢిల్లీలో భారత్ నిర్వహించనుంది. ఈ చర్చల్లో పాల్గొనేందుకు యూ.ఎస్. విదేశాంగ మంత్రి మైఖేల్ ఆర్. పాంపియో మరియు రక్షణ మంత్రి మార్క్ టి. ఎస్పర్ 2020 అక్టోబర్ 26-27 తేదీల్లో భారత్లో పర్యటించనున్నారు. భారత్ తరఫున రక్షణ మంత్రి శ్రీ రాజ్నాథ్ సింగ్ మరియు విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్, రక్షణ మరియు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల ప్రతినిధి బృందాలకు నేతృత్వం వహించనున్నారు.

మొదటి రెండు 2+2 మంత్రుల చర్చలు 2018 సెప్టెంబర్లో న్యూఢిల్లీలో అలాగే 2019లో వాషింగ్టన్ డీసీలో జరిగాయి. అన్ని ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు పరస్పర ప్రయోజనం కలిగిన ప్రపంచ అంశాలను మూడో విడత చర్చలకు అజెండాగా నిర్దేశించారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 21, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.